చెట్టు - క్రింద ముచ్చట్లు

తావలచింది రంభ

ఒరేయి పెళ్ళి చేసుకోరాదుట్రా పెళ్ళి డొచ్చిన యువకుడిని'

'సంబంధాలు వచ్చినవి కువరద్దూ'

ఇంత రకు వుంచిన దొరకక్కన్నమాట పెళ్లి చేసుకోక పోవటం అట్లా అవుతే నే చెప్పుతా పట్టు. కమల సంబంధం మాట ఏమవుతావు'

'నల్లగా కాకిలాగ వుంటుంది అ పిల్లనా'

నలుపు యిష్టం లేకపోతే రాజమండ్రి సంబంధం చేసుకో

ఏమిటీ మరీ అంతయెరుపా కోతిలాగ

'ఏరే! మరి శారద మాట్లాడి

అంత పొట్టిపిల్ల అసలు బాగుండదు బాబాయి.

పొట్టిదైతే వచ్చుకపోతే విమలను చేసు

'అమ్మో పొట్టిమొగుడుపొడుగు పెళ్లాం అంటారు అసలు చేసుకోను.

'అదీ బాగుండకపోతే రాధనుచేసుకో సామాన్యంగా వుంటుంది

వట్టి చదువురానిమొద్దు ఎలా చేసు కోనేది చెప్పు

అలాంటి వుద్దేశమున్నప్పుడు సుమతిని వప్పుకో.

యీ కాలంలో చదువుకున్న ఆడవాళ్ళను చేసుకున్నంత బుద్ధితక్కువ యింకోటిలేదు అయినా మరీ బి. ఎ ప్యాసు అయినదాన్నా.

అన్నింటికి చెన్నిచెప్పుతె ఎట్లా రా పెంకుసూరుసంబంధం చేసుకో అన్ని విధాలా బాగుంది!

అంతమూరుమా? రాకపోకలకు చాల శ్రమ బాబాయి యీ రోజుల్లో.

దగ్గరగా వుండాలంటే వూళ్ళో సంబంధము వుండనే వుంది గా'

మరీ వూళ్ళో సంబంధం అవుతే అల్లుడంటే చులకన యేర్పడుతుంది అసలు బాగుండదు.

ఎట్లాగురా నీకు నచ్చచెప్పేది రామ సుబ్బమ్మను చేసుకోటానికి యేం?

ఈరోజుల్లో ఆ పేరేంటి? అసలు ఆ పేరువింటేనే నాకు డోకాస్తోంది

కక్కడు నాయనా, నీకు పేరేప్రధాన మవుతే సుశీలను చేసుకో

'వాళ్లు బీదవాళ్ళు. కట్నం కానుక యిస్తారా పెట్టకారా పాపం పాళ్ళదగ్గర యేముంది'

నీకా వుద్దేశం వుంటే కోనవారి సంబంధం చేసుకో. బాగా డబ్బు కలవాళ్లు కట్నం కానుక అడిగినంత యిస్తారు.

ఏమో కట్నాలు యిస్తారన్నమాటేగాని అంత భాగ్యవంతులసంబంధం చేసుకుంటే మనం నెగ్గలేము బాబాయి మనం మన యెత్తుకు సరిపోయేది చూసుకోవాలి కాని

లేదతిశాన్న మొన్న వచ్చిపోయాడు మరి దానిమాట యేమంటావు?'

'సన్నగా పూచికపుడకల్లాగ నాకు అసలు యిష్టంలేదు

పోనీ కళని చేసుకోవటం యిష్టమేనా

అమ్మో అంతలావా రోలింగ్ స్టోన్ లాగ.'

నీకు యేమీ కుదరవుగా యిప్పుడ్నీ యెం దుకు? వనజను చేసుకో నీకు పిల్ల అన్ని విధాలా నచ్చుతుంది

'అజమేకాని మీ మామగారు యేం చేస్తున్నారంటే పురోహితము అంటే ఎంత హేవర్డో ఆలోచించు బాబాయి

నీకు వుద్యోగస్థుడు మామగారు కావాలంటే తాసిల్దారుకూతుర్ని యిస్తామన్నారుగా?

'ఓహో బాగానేవుంది ఇహను ఆయన్ను చూసి చేసుకోవల్సిందే

లలిత సంబంధం కూడ మరచిదే ఒకత్తే కూతురు. చాలా బాగుంటుంది.

ఒక్క ఆడపిల్ల వదిన్లా, మరదళ్ళు బావమరదులా? సరసాలుకూడ కరువేనా?

పోనీ కామాక్షిని చేసుకో పెద్దకుటుంబరా.'

పదిమంది అల్లుళ్ళలో నీనొక్కణ్ణి అంతేనా ఏం మర్యాదుంటుంది

ఒరేయి నాయినా నీకో సలామ్. నీకు కావలసిన కన్య యీ ప్రపంచంలో యింతవరకు పుట్టకున్నట్టు తీనలేదు, ముందు అలాంటి పని జరుగుతుందని తోచదు నే వస్తా

'మాస్తూ వుండు నేవెతుక్కొస్తా!!

పెళ్లి అయిన తర్వాత

'ఓరేయి, నీకు కోపం వద్దు, నువ్వు చేసుకున్న పిల్ల యేం బాగుందిరా? నే చెప్పిన సంబంధాలు అన్నింటికి వంకలు చెప్పావు. పిల్ల వల్లగా వుందిగా

'నల్లని రూపైనా మొహంలో కళవుంది బాబాయి; నువ్వది గ్రహించటల్లా'

సరేలేకాంచేము పొట్టిదిలాగ కనిపిస్తోందే',

'పొడుగు కాదుగా, నయమే.

'జుట్టు చాల తక్కువ, చాలా వూడి పోయిందిట'.

'జుట్టుదేముందిలే. రిటా కాస్తే రేపే పాటికి వస్తుంది. యీలోగా పవరాలు వుండనే వున్నాయి.

'కట్నం కానుక కూడ అంతంత మాత్రంగానే వుంటే'

'చదువుకున్న వాళ్లదగ్గర వనం కూడ ఎట్లా ఆశపడటం యేం లాభం బాబాయి నిజానికి కన్నాలరలే మన కూరి చాలరకు నాకేనమైంది'

'చదువు పెద్దబలకిక వరకట్నంగా!

'ఏం చదువుకున్న ఆడవాళ్లంతా యేం చేస్తున్నారేమిటి పాయ్యిపడ్గిరకేగా. అసలు యీ రోజుల్లో చదువుకున్న మగవాళ్లకే వుద్యోగాలు దొరక్కపోతే, యిక ఆడ వాళ్ల సంగతి చెప్పాలి'.

'కాంచను స్థూలకాయము కాయెట్లా గైనా'.

'సన్నగా వుంటేంకంటే, లావే నయం'.

'పేరూ అంత బాజాగ్గా లేదేం'.

'పేరులో యేముంది. అంత బాగుండక పోతే, పేరు మార్చేస్తా నిజానికి నేను 'పద్మ' అని పిలుద్దామను కుంటున్నా'.

'అట్లా తిరిగి, యిట్లా తిరిగి, చివరకు దూరంగానే పాయ్యావే'.

'దూరంగా వుంటే వుండే మజా నీకు తెలీట్లా దూరంగా వుంటేనే, మర్యాదలు గౌరవాలు'.

'నీకు జనం అంటే ఎంత చిరాకైనా నీకు తప్పలా నీ ఆవిడ మీ మామగారికి ఆరోదిటిగా'.

'అసలు పెళ్లెందుకు చెప్పు, పిల్లలోనన మేసాలో అసలు పెళ్లి యొక్క అంతిర్యమే నీకు తెలియక పోతే',

'మీ మామ గారు యేమీ వుద్యోగ స్థుడు కాదే'.

'పురోహితరం కాదు; కొంతవరకు నయం కాదు'?

'ఇంతకీ తావలచింది రంభే, తా ముని గ్ది గరగ, నీతో హదన యెరుదుకు, వస్తారా అబ్బాయ.

హోమియోపైవైద్యం

శ్రీ

కొడవటిగంటి కుటుంబరావు

చెవుడు

ఈ వ్యాధికూడా ఇతరవ్యాధుల వలెనే కలిగినప్పుడు పాటికిలగిన చికిత్సజరగాలి నిలుగగాఉన్న చెవుడు నయంకావడం కష్టం కానిపక్షంగా వచ్చినది సాధారణంగా నయమవుతుంది ఒక్కొక్కప్పుడు చెవికాలవ వూడిపోయి చెవుడువస్తుంది చెవిపరీక్షించి జాగ్రత్తగా సుభ్రంచేయాలి చెవులలో పుల్లలూ, గుబిలి తెడ్డులూ పెట్టడంవల్ల గుబిలి మరింతలోపలికి పోవచ్చు జలబుచేసినప్పుడు గొంతు నరచి చెవికిపోయే సాళాలు మూసుకు పోయి చెవుడుకలిగితే ముక్కు నోరు గట్టిగా మూసుకుని ముక్కులోకి గాలి ఊదితే చెవి తెరుచుకుంటుంది. గుబిలి ఎండిపోయి గట్టిపడితే చెవిలో గ్లిసరిన్ వేయవచ్చును చెవిలోవేసే గ్లిసరిన్ నోటికి తియ్యగాఉండాలి పుల్లగాఉండరాదు కరటోవేసుకొంటే బాధకలగరాదు.

చెవినాళం ఎండిపోవడంవల్లగాని, చెవిలో గుబిలిలేకపోవడంచేతగాని చెవుడు కలిగితే "కాల్కా పజిటాబిలిస్" గాని "లెకసిస" గాని పనిచేస్తుంది.

చెవుడుతోపాటు హోరుకూడాఉంటే "ఎరేట్రం" వెంటనే గుణమిస్తుంది

చెవుడుతోపాటు చీముకూడా ఉంటే "పల్సటిల్లా", "మెర్క్యూరియస్", "సల్ఫరు", "కాల్కేరియా" "కాస్టికం" ఎంచి ఇవ్వాలి.

చెవుడు కడుపరపోసిన తరువాతనస్తే "పల్సటిల్లా" గాని, "కాల్కా పజిటా బిలిస్" గాని ఇవ్వాలి; స్కార్లెట్ జ్వరం అనంతరకస్తే "బెల్లడోనా" గాని, "హెపార్ సల్ఫ్" గాని ఇవ్వాలి; మశూచికం అనంతరం వస్తే "మెర్క్యూరియస్" గాని, "సల్ఫరు" గాని ఇవ్వాలి.

జలుబుతోపాటు గుటక పట్టినప్పుడు ముందే గొంతు నొప్పితో చెవుడుకూడా ఉంటే; "కెమోమిల్లా"; "ఆర్సెనిక్", "మెర్క్యూరియస్" లేక "లెకసిస" ఇవ్వవచ్చు.

వాతపునొప్పుల జబుబుచేత అణచి పెట్టడంవల్ల చెవుడు వస్తే, వాతపునొప్పులకు తగిన చికిత్సచేసి అనంతరం "బ్రయోనియా", "జెల్సిమియం", లేక "సల్ఫరు" ఇవ్వాలి

లేపనాలతో చర్మవ్యాధులు అణచడం వల్ల చెవుడువస్తే చర్మవ్యాధులకు తగిన చికిత్స చేయాలి ముఖ్యంగా "సల్ఫరు" గాని, "అంటిమోనియం క్రూడం" గాని ఇవ్వవచ్చును

మలబద్ధతతో బాధపడేవారికి చెవుడు వస్తే "నక్సవొమికా" ఒక్కొక్కప్పుడు పని చేస్తుంది నరాలసంబంధమైన జ్వరం వంట చెవుడువస్తే "ఆర్నికా" గాని, "ఎసిడుపాసస్" కాని ఇవ్వాలి

టాన్సిల్సు వాయడంచేత వచ్చిన చెవుడుకు "మెర్క్యూరియస్" లేక "స్టాఫిసేగ్రియా" పనిచేస్తుంది.

పైన చెప్పిన ఔషధాలుకాక, లక్షణాలనుబట్టి "విరేట్రం" "స్టాఫిసేగ్రియా", "ఆర్సెనికం", "హైయోస్యామస్" కూడా ఇవ్వవచ్చు అతిమొండి కేసులకు "సైనీషియా" లేక "కాల్కేరియా" ఇవ్వవచ్చు.

గవదబిళ్లలు

చిన్నపిల్లలలో మెడమీద చెవికిందుగా ఉండే గ్రంథులు వాస్తాయి ఇది అట్టే ప్రమాదకరమైన వ్యాధికాదు గాని మెడ వాపు తగ్గి వ్యాధి ఇతర అవయవాలకు ప్రాకినప్పుడిది ప్రమాదకరం. ఈ వ్యాధి కలిగినప్పుడు లోపలికి చలి సోకకుండా చూడాలి.

ఈవ్యాధికి ప్రధానౌషధం "మెర్క్యూరియస్"

వాపు ఎర్రగా ఉండి, బాధ జాస్తిగా ఉంటే; ఆకస్మికంగా ఈ వాపుతగ్గి సంధిగాని అవస్థాకరకరంగాని కలిగిన పరిస్థితిలో "బెల్లడోనా" వాడాలి

మెడవాపు తగ్గిన అనంతరం వృషణాలు హత్తే "పల్సటిల్లా" ఇచ్చి కొన్ని రోజుల అనంతరం "మెర్క్యూరియస్" గాని "సల్ఫరు" గాని ఇవ్వాలి

మెడవాపు తగ్గిన అనంతరం మానసిక వ్యాధులు కలిగినప్పుడు "బ్రయోనియా" కూడా కొన్ని సమయాల్లో ఉపయోగపడతుంది

వాపు ఎడమవైపున కలిగి ముదిరిన ఎడుపురంగుగా ఉంటే "రస్టాక్స్" ఇవ్వాలి

జ్వరం తక్కువలో ఉంటూ, వాపు బిగపడి మొండికత్తెగా, వాపు తగ్గిలోయి జీర్ణకోశ సంబంధమైన లక్షణాలు బయలు దేరితే, ఆరంభదశలో ఇచ్చిన "మెర్క్యూరియస్" పనిచేయకపోయినా రోగి అదివరలో విశేషంగా రసంవాడినా "కాల్కా పజిటాబిలిస్" ఇవ్వాలి దీనితో చికిత్స పూర్తికాకపోతే "కాప్సికమ్" కూడా ఇవ్వవచ్చు

"బెల్లడోనా" లక్షణాలను తేరగంటలోగా "బెల్లడోనా" కుదర్చకపోతే "హైయోస్యామస్" ఇవ్వవచ్చు.

విండ్సర్‌లో ఇటీవల జరిగిన పండితులతో గల్పిన చర్చిల్ సుదీర్ఘ పండెం ప్రారంభానికి పూర్వం బ్రిటిష్ మాజీ ప్రధాని "నిజయంసాధించము" విపు తున్నాడు"

ఏ మి చ్చే ది?

ఎంతో అపాయంగా మెచ్చుకొనేది. మీ అభిరుచిని ప్రతిబింబింపజేసేది. అయిన బహుమతిగా—ఎవర్‌షార్ప్ జాయలర్ సెట్టును యివ్వండి అది ప్రశస్తమైన పనితనము మనోజ్ఞమైన డిజైను. ఎక్కువ ప్రయోజనకారి గల సెట్టు దాని పూర్తిలంగారు పాయింటు ఏమాత్రం చప్పిడి లేనంత మెత్తగా వ్రాస్తుంది పేరొందిన జీగ్లర్‌పేటెంటు విధానం వల్ల నిరా బొట్టి పోదు, కక్కదు దానికి యీదు తోడైన రిపీటర్ పెన్సిలుకు, మీట నొక్కినంతనే కొత్త ముంబుకుడా వస్తుంటవి

ఈనాడే మీ స్టేషనరు వద్దగాని జాయలర్ వద్దగాని అడగండి. అందమైన బహుమతి పెట్టెలో మిక్కిలి ప్రశస్తమైన బహుమతిని యివ్వమని అడగండి

దిగుమతి నియమములవల్ల స్టాకు పరిమితంగా మాత్రమే దొరికింది మీ జాయలర్ సెట్టు తప్పక తెచ్చుకొనండి.

ఎవర్‌షార్ప్ పి జెన్సీ

బొంబాయి. బాంబే మ్యూచువల్ బిల్డింగ్, హార్నబీ రోడ్డు, పోర్టు
కలకత్తా: 10, చౌరింగీ టెంగుసూరు 2 సౌత్ పెరేడ్

ఎవర్‌షార్ప్
వారి
జాయలర్ సెట్
EVERSHARP



గ్రంథ పరిచయము

భారతము-తిక్కన రచన

రచన: విద్వాన్ ఘంటి లక్ష్మీనారాయణగారు, ఎం. ఏ బి. ఇడి
ప్రచురణ: సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరం, వెల రూ 2-8-0

ఈ గ్రంథం తిక్కన భారతరచనమీద పంక్తిస్తవాఖ్య. తిక్కన భారతంపట్ల ఔత్సుక్యం కల్గించటానికీ, విద్యార్థులకూ ఉపయుక్తంగానూ వున్నది ఆంధ్ర వాఙ్మయంలో విమర్శావాఙ్మయం చాలా కొరతగా వున్నది రచయిత ప్రయత్నం అభినందనీయం. భారత మంటేమీదా, యేపర్వాని కా పర్వం సమగ్రమైన విమర్శనను రచించటానికి రచయితకు ప్రోత్సాహం కలుగగలదని ఆశించుతున్నాం

మైసూరు దసరా సంచిక

మైసూరు ప్రభుత్వ ప్రచురణ - వెల తెలియదు. నాగలి దున్నుతున్న కర్షకుని త్రివర్ణ చిత్రంతో పంచిక చాలా ఆకర్షణంతంగా వున్నది లోపల మైసూరు మహారాజావారి పూర్తి పేజీ త్రివర్ణ చిత్రం వున్నది ఇరవైకాళ్ల మైసూర్ సంస్థానంలోని, చారిత్రాత్మక ప్రదేశాలకూ, క్షేత్రాలకూ, కళాసంపదలకూ సంబంధించిన అనేక ఛాయాచిత్రాలున్నాయి.

అందచందాల విషయం అలా వుండగా మైసూరు సంస్థానంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలుసుకునేటందుకు ఈసంపుటి చాలా సావకాశం గావున్నది శ్రీయుతులు చెంగల్వ రాయరెడ్డి, కె. టి. భాష్యం, కె. హెచ్. శ్రీనివాసన్, కస్తూరి రాజచెట్టి, గోపాలస్వామి అయ్యంగార్, మేరీ సి రాక్, ఎ నంజుండరావ్, నాట్యవిశారద శ్రీ నాగభూషణరంగార్ల ప్రముఖ వ్యాసాలతో ఇంకా యితర అధికార ప్రముఖుల వ్యాసాలతోనూ సంపుటినిండివున్నది. మైసూరు సంస్థానానికి సంబంధించిన అనేక విషయాలను తెలుసుకోవటానికి సావకాశంగా ఈసంపుటిని ఇంత ప్రయోజనకరంగానూ, ఆకర్షవంతంగానూ తేగలిగినందుకు మైసూరు ప్రచురణశాఖవారు అభినందనీయులు

ఋతుమతీ వివాహ శాంత్యాది గ్రంథ కదంబ

గ్రంథకర్త, వేదరత్న వేంకటరామావధాని ఆస్థాన మహావిద్వాన్, మైసూరు, ముద్రణ- మైసూర్ కారసేమన్ ప్రెస్ మూల్యము, 8 అణాలు

ఈ గ్రంథం కన్నడాక్షరాలలో ముద్రితమై ఉన్నది దీనిలో ఋతుమతీ వివాహ శాంతి పరిభాష, వివాహవత్సర గర్భిణీ శాంతి, ఉపనయన కాలాతిక్రమణ ప్రాయశ్చిత్త, సముద్రయాన ప్రాయశ్చిత్త, అనే అధ్యాయములున్నాయి ఈ అధ్యాయాలలో వీటికి కావలసిన సంస్కృత మంత్రాలు కన్నడాక్షరాలలో ఉన్నాయి

శ్రీమద్రామాయణము

బాలకాండము, శ్రీ రామ జననము వెల 2-0-0. కోపల్లె శివకామేశ్వరరావు, పిఠాపురరాజకళాశాల కాకినాడ

ఇది సుప్రసిద్ధ విద్వాంసులు విద్వాన్ శ్రీ కోపల్లె శివకామేశ్వర రావుగారు రచిస్తున్న ఆంధ్ర రామాయణము ఇందులో శ్రీ రామ జననం వరకూ ఉన్నది

శ్రీ శివకామేశ్వర రావుగారు రచించే ఈ రామాయణంలో ఒక విశిష్టత ఉన్నది తెలుగులో రచింపబడే ఉత్తమ రామాయణాల్లో ఇది ఒకటిగా పరిగణింపబడగలదని ఈ ప్రకటిత రామాయణాన్ని బట్టి గ్రహించవచ్చును పిరి కవితలో వ్యర్థ పదాలు లేకపోవడము, సముచిత పద ప్రయోగము చాలా ప్రత్యేకంగా పేర్కొనవలసి ఉన్నాయి ఉదాహరణకు ఒకటి రెండు పద్యాలు

మంజు॥ లలనల్ వినూతన విలాసభద్రలై
యలపావలోకన సుధాభిషరణం
బుల గల్పకల్పన విధూళితోడఁజె
న్నరరాయ బ్రహ్మపదముందు ల్పినన్
క॥ జనవరు! వంశకలేని మనమున గోరి
హయ సిద్ధ॥ మఖమొనరింపఁగనుసంకల్పిం
చితి, నీ। దనుపవలయు బుష్యశృంగు
యజ్ఞము నడుపన్

సంపాదక లేఖలు

సిమెంటు కరువు

నందిగామ తాలూకాలో ఇంటి రిపేరీలకు; పబ్లిక్ బావుల మరమ్మతులకు సిమెంటువలయునో తహసీల్దారు 20 కట్టల వరకు సిమెంటు పర్మిటుయిచ్చి రైతులకు ప్రజాసేవకునకు తోడ్పడుచున్నారు. అయితే పర్మిటు పొందినవారు నందిగామలో సిమెంటు పాపులేని కారణమున వారికి వలయు 1,2, సిమెంటు కట్టలకై- అతిక్యయప్రయాసలకు లోనై విజయవాడ వెళ్లి తెచ్చుకొనవలసివచ్చుచున్నది అందువల్ల అ ఖర్చులతో పాటు యిచ్చటికి చిక్కటి బజారులో కొనుక్కొన వచ్చునని ఉద్దేశ్యముతో ప్రహారీకము చీకటి బజారులవైపు దృష్టి ప్రసరింపచేయుచున్నారు. బ్లాకుమార్కెట్లు నరికట్టవలెనని ప్రభుత్వం వారు చేయు ప్రకటనలు, ఆచరణలో ప్రజలకందుబాటులో మాపినచో మాని నియంత్రణకు దోహదమివ్వగలదు దుక్కిడనీ మెంటు బ్లాకుమార్కెటు జరుగుటకు కారణం, డీలరు-పాపులేని కారణమనియే తలపడక తప్పదనుకుంటాను; కనుక ప్రభుత్వధికారులు నందిగామలో ప్రజలపడుపాటునకై తగు ఏర్పాట్లు గావింపదరని, విశ్వసిస్తు చున్నాము. ఇట్లు

రేపాల బుచ్చిరామశేయ్యద్రెడ్డి,
తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు.

* * *

ఇన్సూరెన్సు కంపెనీలు: పట్టాదారుల పరిపాలన

ఆర్యా!

భారతదేశములో ఇన్సూరెన్సు కంపెనీలలో మిన్నయిన ఓరియంటల్ ఇన్సూరెన్సుకంపెనీని కొద్దికాలములో పూర్తిగా పట్టాదారులచే పరిపాలింపబడే కంపెనీగ చేయుచునని ఆ కంపెనీ డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు సర్ పురుషోత్తమదాసు రాహూరుదాసుగారు ఇటీవల చేసిన ప్రకటన పట్టాదారులకు కొప్పు సంతోషమును కలిగించినది. మనదేశములోని ఇన్సూరెన్సు కంపెనీలు అన్నీ సర్వసాధారణముగ అన్నివిషయములలోను ఓరియంటల్ ఇన్సూరెన్సు కంపెనీనే ఆదర్శముగ పెట్టుకొని నడుపబడుచున్నవి

అభివృద్ధిగల కంపెనీలలో షేరు హోల్డర్లు షేరు ధనము పట్టాదారుల క్షేమ, జీవితనిధులలో సహస్రాంశమైనను లేదు కాని పాయయున్న వడతులు, వగయానములు తారుమారు నున్నవి కొన్ని కంపెనీలలోని డైరెక్టర్లు దివిడెండు తీసికొనక పోయినప్పటికీ, సిటింగ్ ఫీజులు, ట్రావలింగ్ యలవన్సులు, పేటాల రూపముగ వేలకు వేల రూపాయాలు ప్రతి సంవత్సరమూ పొందుచున్నారు. కంపెనీల పాలక వర్గంలో పాల్గొనవంతు పట్టాదారులకు అవకాశమున్నను ప్రస్తుతము జరుగుచున్నది ఏమనగా కంపెనీ షేరుహోల్డర్లే పట్టాదారుల తరఫున డైరెక్టర్లుగ (వారి తాబేదారులచేత (పాక్సీలు ప్రోచేసికొని) వస్తున్నారు. లేదా వారి కూటమిలోని వారినే తీసికొని వస్తున్నారు

కావున కాలపరిస్థితులు ఆలోచించి 16 సంవత్సరములు అనుభవమున్న కంపెనీల షేరుహోల్డర్లువారివారి పెట్టుబడులను కొద్దిపాటి కంపెనీ సేమనులో తీసికొని కంపెనీలను పట్టాదారుల శ్రేయస్సుకొరకు వారికే వదిలిపెట్టుట మంచిది అందువల్ల నిపుణులయిన భీమాశాస్త్రవేత్తలు ఎక్కువ జాగ్రత్తతో అభివృద్ధికరముగ నిర్వహించెదరు ఇట్లు,

యద్దనపూడి రామబ్రహ్మం,
ఆంధ్రదేశకేసరియ భీమాంపెల ఏజెంట్ సంఘం కార్యదర్శి విజయవాడ